




# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 18-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్






క్రైమ్ మిర్రర్, పలిమెల ప్రతినిధి

ప్రభుత్వ భూమి పరిరక్షణకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు.. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఆక్రమణలు ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. కానీ ఆదేశాలు జారీ అయి నెలలు గడుస్తున్నా.. పరిస్థితిలో మాత్రం మార్పు కనిపించడం లేదని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. దీంతో "అధికారుల ఆదేశాలకే విలువ లేకపోతే.. సామాన్యుల ఫిర్యాదులకు దిక్కెక్కడ?" అంటూ ప్రశ్నలు వినిపిస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని సర్వే నంబర్ 278కు సంబంధించిన ప్రభుత్వ భూమి, ప్రజా వినియోగ దారిపై వివాదం కొనసాగుతోంది. ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రజలు వినియోగించే దారికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఆరోపిస్తూ సూరం మహేష్ తదితరులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు.

మిగతా 2లో


Government of Telangana
District Panchayat Officer, Jayashankar Bhupalpally

Letter No. A2/246/2026-Pts, Dated 03.

Sub: Suraram Gram Panchayat – Petition submitted by Sri Sooram Mahesh and … regarding alleged encroachment of Government land and public pathway by … Gangarapu Sai – Request to take necessary action and furnish Action Taken … Reg.

Ref: Petition submitted by Sri Sooram Mahesh and others, residents of Suraram V…

&&&

I invite your attention to the reference cited.

A petition has been received from Sri Sooram Mahesh and others, residents … Village, alleging that Sri Gangarapu Sai is carrying out construction activities by e… upon Government land and a public pathway in Sy.No.278 of Suraram Vi… petitioners have further alleged that a pathway which has been in public use for se… is being obstructed due to the said construction activities, thereby causing inconv… the villagers and leading to disputes among the local residents.

Therefore, the Mandal Panchayat Officer, Mahadevpur Mandal, is req… examine the matter in coordination with the concerned Gram Panchayat and … Authorities, verify the facts at field level, take necessary action as per rules whe… encroachment or irregularity is noticed, and furnish a detailed Action Taken Rep… with supporting documents to this office at the earliest for taking further necessary … the matter.

Encl: As above.

District Panchayat Officer,
Jayashankar Bhupalpally

## బడి బాటపై నిర్లక్ష్యం ఎందుకు...!

- సంవత్సరాలు గడుస్తున్న తీరని సమస్య  కాలం వెళ్లదీస్తున్న అధికారులు
- నిర్లక్ష్యపు సమాధానాలతో సమస్య దాటవేత
- ఉన్నతాధికారుల ఆదేశాలు భేఖాతర్ చేస్తున్న కిందిస్థాయి ఉద్యోగులు
- నిర్లక్ష్యపు మాటున రెవెన్యూ అధికారులు
- రెవెన్యూ అధికారులు తీరుతో పుర ప్రజలు ఇబ్బందులు
- కలెక్టర్ చొరవ చూపాలని పుర ప్రజలు వేడుకోలు

2లో

## హెచ్ఎండీఏలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం-2026 వేడుకలను గురువారం అమీర్‌పేట స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లోని హెచ్ఎండీఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్ర అభివృద్ధి, పురోగతిలో హెచ్ఎండీఏ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. అధికారులు, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్, సెక్రటరీ శ్రీనివత్స కోట, డైరెక్టర్ అర్బన్ ఫారెస్ట్రీ రోహిత్ గోపిడి,  చీఫ్ ఇంజనీర్ పరమ్ జ్యోతి, డైరెక్టర్లు, సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బడి బాటపై నిర్లక్ష్యం ఎందుకు...!



**క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల :** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నరసయ్య గూడెం ప్రాథమిక పాఠశాలకు దారి ఏర్పాటు విషయంలో ఏండ్లు గడుస్తున్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలకు వెళ్లే దారిని కొంతమంది రైతులు మూసివేసిన విషయము జిల్లా కలెక్టర్, తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినప్పుడు పాఠశాలకు దారి ఏర్పాటు చేయాలని కలెక్టర్ తహసీల్దార్ కు ఇచ్చిన ఆదేశాలు నేటికి అమలు కాలేదు. పాఠశాలకు దారి మూసి వేయటంతో అందులో నడుస్తున్న అంగన్వాడి కేంద్రం అద్దె భవనంలో నిర్వహిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాల భవనములో నిర్వహించకపోవడం వల్ల పాఠశాల నిరుపయోగంగా ఉండటంవల్ల దారిని కొంతమంది రైతులు మూసివేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. మళ్లీ అంగన్వాడి కేంద్రానికి కొత్త భవనం నిర్మించాలని ప్రయత్నాలు జరుగుతునాయని నర్సయ్య గూడెం వాసుల ఆరోపణ. అయితే స్థల దాత కొప్పు భిక్షమయ్య ఎనిమిది కుంటల భూమిని ఇచ్చిన స్థలములో ప్రాథమిక పాఠశాల భవనమును గతంలో నిర్మించారు. ప్రస్తుతం దారి లేని కారణంగా పాఠశాల భవనము శిథిలావస్థలో ఉంది. ప్రాథమిక పాఠశాలకు దారి ఏర్పాటు చేసి పునర్ వైభవము తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.ఇట్టి విషయమై స్కూల్ కి దారి చూపించాలని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశాలు వున్నా అట్టి ఆదేశాలను లెక్క చేయకుండా వ్యవహరిస్తున్న మండల రెవెన్యూ సిబ్బందిపై కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని పుర ప్రజలు కోరుతున్నారు. స్కూల్ దారిని చేపడితే పిల్లల భవిష్యత్తు బాగుంటుంది దారి లేక ప్రజా ధనం తో నిర్మించిన భవనం నిర్వీర్యం అవుతున్నది. భవనం వాడుకలో లేక శిథిలా వ్యవస్తకు దారితిస్తుంది కాబట్టి దారి విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న మండల ఆర్ ఐ పై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చట్ట పరమైన చర్యలు తిసుకోవాలని పుర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఆర్బివిఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా వేడుకలు





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్బివిఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్ట్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం రాష్ట్ర చరిత్రలోని త్యాగాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకోవడంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, సుపరిపాలన, ప్రజాసేవ పట్ల మన బాధ్యతను పునరుద్ఘాటించే ముఖ్యమైన రోజని అన్నారు. తెలంగాణ చరిత్రలో ప్రజల హక్కులు, గౌరవం, స్వేచ్ఛ కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజా పాలనలో పారదర్శకత, నిష్పాక్షికత, ప్రజలకు అందుబాటు, ఫిర్యాదులపై తక్షణ స్పందన, బలహీన వర్గాల పట్ల సున్నితత్వం, జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసుల పాత్ర కీలకమని, ప్రతి పౌరుడితో గౌరవంగా వ్యవహరించడం, చట్టబద్ధంగా మరియు నిష్పాక్షికంగా విధులు నిర్వహించడం, బాధితులకు న్యాయం అందించడం ద్వారా ప్రజా పాలన స్ఫూర్తిని ఆచరణలో చూపాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. సైబర్ నేరాలు, మహిళలు మరియు బాలలపై నేరాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, ట్రాఫిక్ సమస్యలు వంటి ఆధునిక సవాళ్లను ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలు, రాజ్యాంగ స్ఫూర్తితో కూడిన పోలీసింగ్ అవసరమని అన్నారు. విధి, క్రమశిక్షణ, సమగ్రతతో ప్రజలకు సేవ చేస్తూ ప్రజా పాలన స్ఫూర్తిని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ చేతన , మురళీధర్ ,వెంకటేశ్వర్లు, కె అర్ కె ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, టి భరత్ , యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు , నరహరి డి ఎస్ పి లు సతీష్, ఆదూరి శ్రీనివాసరావు, సందీప్ రెడ్డి, దేవారెడ్డి, అమృతారెడ్డి, సోమ నారాయణ సింగ్ , తోట శ్రీనివాసులు, తిరుపతి జగదీష్ ,యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సి రమాదేవి ,ఇతర ఇండోర్ , ఔట్ డోర్ , ఫ్యాకల్టీ సభ్యులు, పోలీసు సిబ్బంది, శిక్షణలో ఉన్న అధికారులు పాల్గొన్నారు.

## కట్టుకుంటే కట్టుకోనివ్వండి.. తర్వాత కూల్చేస్తాం!

ఫిర్యాదుపై 03-06-2026న జిల్లా పంచాయతీ అధికారి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు. గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలని, ఆక్రమణ ఉన్నట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా చేపట్టిన చర్యలకు సంబంధించిన యాక్షన్ టేకన్ రిపోర్ట్ ను ఆధారాలతో సమర్పించాలని కూడా ఆదేశాల్లో సూచించినట్లు తెలిపారు. అయితే ఆదేశాలు వెలువడి నెలలు గడుస్తున్నా.. నిర్మాణాల విషయంలో స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు. దీంతో అధికారుల ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయా? లేక క్షేత్రస్థాయిలో ఏదైనా ఒత్తిడి పనిచేస్తుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**కట్టుకుంటే కట్టుకోనివ్వండి.. తర్వాత కూల్చేస్తాం!?**

ఇదే విషయంపై గురువారం సంబంధిత అధికారిని సంప్రదించగా, “ఎంపీఓ మీటింగ్/ట్రైనింగ్‌లో ఉన్నారు” అంటూ సమాధానం ఇవ్వడంతో పాటు ఫిర్యాదుదారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణాలు కొనసాగుతున్న సమయంలోనే అధికారులు స్పందించాల్సి ఉండగా.. “ఇప్పుడు కట్టుకోనివ్వండి.. తర్వాత కూల్చేస్తాం” అన్న ధోరణిలో వ్యవహరించడం వెనుక ఆంతర్యమేమిటి? అని ఫిర్యాదుదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ భూమి, ప్రజా దారి వంటి అంశాల్లో ఆలస్యం జరిగితే పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. జిల్లా స్థాయి అధికారి ఆదేశాలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో చర్యలు ఎందుకు ఆలస్యమవుతున్నాయో ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఆదేశాలున్నాయి.. ఫిర్యాదులున్నాయి.. సమస్యపై ఆధారాలున్నాయని ఫిర్యాదుదారులు చెబుతున్నారు. ఇక మిగిలింది అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పుడు స్పందిస్తారన్నదే. సూరారం ప్రభుత్వ భూమి వివాదంపై జిల్లా యంత్రాంగం తీసుకునే తదుపరి చర్యలే అసలు విషయాన్ని తేల్చనున్నాయి.

## ఆపదలో ఉన్నవారికి అండగా ఎం ఎల్ ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మండలం పరిధిలోని పెద్దాపురం గ్రామానికి చెందిన మేకల పెద్ద సైదులు కిడ్నీ వాపు సమస్యతో హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చేరి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న స్థానిక నాయకుల వెంటనే వారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 2,25,000/- లను ఎల్ ఓ సి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులతో లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారుడు పెద్ద సైదులు, వారి కుటుంబ సభ్యులు ఎం ఎల్ ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మహిళలకు ఉచిత కుట్టుమిషన్ పంపిని చేసిన ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పుట్టపాక గ్రామంలో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం. మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి శిక్షణ పొందిన మహిళలకు నైపుణ్యాభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ కుట్టుపని,వస్త్ర తయారీ తదితర రంగాల్లో మహిళలకు అవసరమైన శిక్షణను ఉచితంగా అందిస్తూ,శిక్షణ అనంతరం వారి శిక్షణ సర్టిఫికెట్లను అందజేస్తూ కుట్టు మిషన్లను ఉచితంగా అందించి వారి నైపుణ్యానికి అనుగుణంగా పని కల్పించే దిశగా ఆసరా ఫౌండేషన్ చర్యలు చేపడుతోంది. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ,కోలను సుజాత గోవర్ధన్ చేనేత సహకార సంఘ అధ్యక్షురాలు,చిలువేరు సునీత అఖిల భారత పద్మశాలి మహిళా విభాగం జనరల్ సెక్రటరీ చిలువేరు పురుషోత్తం,అఖిల భారత పద్మశాలి సెక్రటరీ,గజం గురునాథం,కోలను గోవర్ధన్,సహకార సంఘ సభ్యులు,సహకార సంఘ కార్యవర్గం,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి, గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కేసీఆర్‌దే: సక్రు నాయక్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి, గిరిజనులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు



రిజర్వేషన్లను పెంచిన సందర్భంగా వెల్దండ మండలం మర్రిగుంట తండాలో బీఆర్ఎస్ నాయకుడు సక్రు నాయక్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సక్రు నాయక్ మాట్లాడుతూ.. దశాబ్దాలుగా గిరిజన తండాలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపుతూ తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. దీంతో గిరిజనులకు స్థానిక పాలనలో భాగస్వామ్యం, రాజకీయ ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం పెరిగాయని పేర్కొన్నారు. అలాగే గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన నిర్ణయం గిరిజన సమాజానికి ఎంతో ప్రయోజనం కలిగించిందని సక్రు నాయక్ తెలిపారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలకు కృతజ్ఞతగా పాలాభిషేకం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో గంగాధర్, రమేష్, సోమ్లా, సంతు, భాస్కర్ నాయక్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనులకు రిజర్వేషన్లు కేసీఆర్ పుణ్యమే

**చేవెళ్ల డిక్లరేషన్ తో దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**గిరిజనులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలి.**

**గిరిజన నాయకుల డిమాండ్**

**క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల :** గిరిజన, ఆదివాసీల , తండాలను పంచాయతీలుగా చేసి, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కేసీఆర్ పుణ్యమేమని, గిరిజనులకు రిజర్వేషన్లు పెంచి రాజకీయ భవిష్యత్‌కు బాటలు వేసిన మాజీ సీఎం కేసీఆర్ లంబాడీ గిరిజనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని గిరిజన సంఘాల నాయకులు అన్నారు. గురువారం నేరేడుచర్ల మండల పరిధిలోగల బూర్గులతండ గ్రామంలో ఎస్టీ రిజర్వేషన్ ను 6% నుండి 10% పెంచినందుకుగాను నేటికి నాలుగు సంవత్సరాలు ఎంఎం పూర్తయిన సందర్భంగా బూర్గుల తండాలో కెసిఆర్, జగదీశ్ రెడ్డి ల చిత్ర పటానికి గిరిజన నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ కెసిఆర్ హాయంలో ఎస్టీలకు సుమారు 37 వేల కోట్ల రూపాయలను కేటాయించి వారి అభివృద్ధికి పాటుపడడం జరిగిందని అదేవిధంగా ఎస్టి రిజర్వేషన్ నాలుగు శాతం నుంచి 10 శాదానికి పెంచిన దేవుడని సుమారు 4,500 తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలు చేసినటువంటి మహానుభావుడని నిత్యం గిరిజన అభివృద్ధి కోసం పాటుపడిన మరో సంత సేవాలాల్ మహారాజు లాగా ఈరోజు లంబాడ ప్రజలు వారిని దేవుడు లాగా కొనియాడుతున్నారని కానీ రేవంత్ రెడ్డి తను అధికారంలోకి రావడం కోసం గిరిజనులైనటువంటి ఎస్టీ లకు దొంగ హామీలు ఇచ్చి చేవెళ్ల డిక్లరేషన్ పేరిట మోసం చేశారని ఎస్సీలకు దళిత బంధు ఎలా



ఇస్తున్నారో అదేవిధంగా ఎస్టీలకు కూడా గిరిజన బంధు ఇస్తానని, ఇల్లు లేని ఎస్టీలకు స్థలం ఇచ్చి ఆరు లక్షలతో ఇల్లు కట్టిస్తానని తప్పుడు వాగ్దానాలు ఇచ్చి ఈరోజు మాట తప్పినటువంటి మోసపూరితమైనటువంటి ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి అని లంబాడా మరియు ఎస్టీలకు మోసం చేసినటువంటి ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో కచ్చితంగా గిరిజనులందరూ బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మాజీ జడ్పిటిసి జగన్ నాయక్ ,బిఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ ఉద్యమ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు న్యాయవాది నగేష్ రాథోడ్,బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు లావుడియా, శ్రీను నాయక్ , భాష్య నాయక్ ,శంకర్ నాయక్, దశరథ నాయక్ ,వల్య నాయక్ యూత్ నాయకులు శివ,యూత్ నాయకులు రమేష్,నాయక్, ప్రసాద్ నాయక్, కామలి బాయి, లఘుపతి నాగు నాయక్,రెడ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంసీలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం....

**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీఎంసీ కమిషనర్ సృజన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అమరవీరులకు నివాళులర్పించారు. ప్రజాసేవ, పారదర్శకత, జవాబుదారీతనంతో మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా అధికారులు,



సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు, సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**పెగడపల్లి సెప్టెంబర్:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం కేంద్రంలో మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం భారత ప్రధాని కారణజన్ముడు నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజు నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించిన సందర్భంగా ఈ రోజును తెలంగాణ విమోచన దినోత్సవంగా గుర్తిస్తారని అన్నారు. తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగించిన పోరాటంలో రైతులు విద్యార్థులు మహిళలు ప్రజలు ధైర్యంగా పాల్గొన్నారు. రజాకారుల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాటాలు చేశారని ఈ పోరాటంలో అనేకమంది తమ ప్రాణాలను త్యాగం చేశారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైంది తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని త్యాగాలను స్మరించుకోవడం మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ఈరోజు మనకు గుర్తు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి మాజీ ఎంపిటిసి చింతకింది అనసూయ రవీందర్ రెడ్డి రాజేశం మండల ఉపాధ్యక్షులు తిరుపతి కార్యదర్శి జనార్ధన్ ఓబీసీ మండల ప్రెసిడెంట్ కూన కుమార్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పవన్ కళ్యాణ్ నామాపూర్ శక్తి కేంద్రం ఇంచార్జ్







శ్రీరామ్ చారి సందీప్ బత్కేపల్లి శక్తి కేంద్రం ఇంచార్జ్ నవీన్, రమేష్ మల్లేశం మద్దులపల్లి శక్తి కేంద్రం ఇంచార్జ్ సునీల్ శేఖర్ వార్డ్ మెంబర్స్ భాస్కర్ రెడ్డి ఎస్సీ మోర్చా నాయకులు తడగొండ అంజయ్య సురేష్ లింగాపూర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ కాసెట్టి రాజు పెద్ది బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్తికుంటలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**- భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ స్వాగతం పలికిన నిర్వాహకులు**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్‌లోని పత్తి కుంట హనుమాన్ సాగర్‌లో మూడో రోజు గణేష్ నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన గణేష్ భక్తులకు నిర్వాహకులు, జీహెచ్ఎంసీ సిబ్బంది సకల సౌకర్యాలు కల్పిస్తూ స్వాగతం పలికారు. గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ వై. శ్రీధర్, జాయింట్ కన్వీనర్ వేణుగోపాల్, రాజేందర్, సురేందర్ రెడ్డి తదితరులు భక్తులకు స్వాగతం పలికారు. జీహెచ్ఎంసీ సిబ్బంది కూడా నిమజ్జన ప్రదేశంలో భక్తుల సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లను పర్యవేక్షించారు. భారీగా తరలివచ్చిన భక్తులు గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో సహకరిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది, నిర్వాహకులకు గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచర్లే...భయభ్రాంతులకు గురిచేస్తున్నారు..!

**విద్యార్థినిపై దాడిని ఖండించిన విద్యార్థి సంఘం**

**మునుగోడు బాలికల గురుకుల పాఠశాల ముందు ధర్నా**

**ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్**




**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిపై ఉపాధ్యాయురాలు కొట్టిన ఘటనపై విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి గోపగోని ఉదయ్ మాట్లాడుతూ విద్యా బుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటిదగ్గర విద్యార్థుల చదువుపై తమ శ్రద్ధ చూపలేమని, ఈ గురుకులాలలో చదివే పిల్లల తల్లిదండ్రులు అందరు వ్యవసాయ కూలీలుగా వివిధ కూలీ పనులు చేసుకునే వారేనని, అలాంటివారు ప్రభుత్వాలను నమ్మి గురుకులాలకు పంపిస్తే వారికి రక్షణగా ఉండాల్సిన ఉపాధ్యాయులు ఇలా భయభ్రాంతులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ ఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్నా కూడా పాఠశాల ప్రిన్సిపాల్ సదరు ఉపాధ్యాయురాలు నుంచి ఏలాంటి వివరణ కోరకుండా తమకేమి పట్టదు అన్నట్టుగా వ్యవహరించడం సరైన విధానం కాదని మండిపడ్డారు.. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అండగా ఉండి రక్షణ కల్పించాల్సిన ప్రిన్సిపాల్ తన విధుల్లో నిర్లక్ష్యం వహించడం, వివిధ కారణాలకు తావు ఇవ్వడమేనని తక్షణమే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ ఘటనపై నిర్లక్ష్యంగా ఉన్న ప్రిన్సిపాల్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులందరికీ కూడా రక్షణ కల్పించే విధంగా భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.. విద్యార్థుల రక్షణ విషయంలో ప్రభుత్వాలు గానీ అధికారులు గానీ నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అండగా నిలుస్తామని తెలిపారు. ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులను ఎస్సై శోభన్ బాబు పోలీసు స్టేషన్ కు తరలించారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కట్ట దశరథ, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శివార్ల నాగరాజు, పగిళ్ల యాదయ్య,బోయపల్లి సాయి,కట్ట ఆంజనేయులు,కుక్కల మహేష్, పగిళ్ల సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

**భాజపా ఆధ్వర్యంలో రామాలయంలో ప్రత్యేక పూజలు**

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలు బిజెపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకీడు మండలంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రమావత్ నరి నాయక్ అధ్యక్షతన సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో జాన్ పహాడ్ రామాలయంలో దీపాలు వెలిగించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ కి దేశ ప్రజలంతా తోడుగా ఉండాలని కోరుకుంటూ 25 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా భారతదేశ ప్రధానమంత్రిగా ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ కార్యక్రమం చేయడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గజగంటి రమణ ,జాన్పహాడ్ బిజెపి మాజీ అధ్యక్షులు కురపాటి రాంబాబు ,మండల ఉపాధ్యక్షులు బెజ్జం సైదులు ,కిషన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్లూరు వెంకట్ రెడ్డి,కల్మేట్ తండా బూత్ అధ్యక్షులు భూక్య ప్రకాష్ నాయకులు, మండల గిరిజన మోర్చా నాయకులు లావుడియా రమేష్ నాయక్, మహిళా మోర్చా నాయకురాలు లక్ష్మి పాల్గొన్నారు.





# ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**పెగడపల్లి సెప్టెంబర్ 17 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని వివిధ ప్రభుత్వ విద్య వైద్య ఆరోగ్య ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ కార్యాలయంలో, అన్ని గ్రామ పంచాయతీలలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఒరుగల అరుణ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విజయభాస్కర్, చెట్ల కిషన్, మహేష్, అధికారులు ఎంపీ ఓ శశి కుమార్ రెడ్డి, ఆర్ఐలు శ్రీనివాస్, జమున సంబంధిత అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**పెగడపల్లి సెప్టెంబర్ 17:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, పెగడపల్లి మండల కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, పెగడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కడారి తిరుపతి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది, పెగడపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.







# మియాపూర్‌లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు....

**క్రైమ్ మిర్రర్ మియాపూర్:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ జి. శ్రీనివాస్ ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఉక్కుపాదం....



**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ :** సైబరాబాద్ పరిధిలో అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు చర్యలు ముమ్మరం చేశాయి. గురువారం మూడు జోన్ల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో 15 అనధికార నిర్మాణాలను గుర్తించి, 16 నిర్మాణాలను కూల్చివేశారు. మరో 3 నిర్మాణాలకు నోటీసులు జారీ చేశారు.

**జోన్ ల వారీగా కూల్చివేతలు:**

శేరిలింగంపల్లి - 5

కూకట్‌పల్లి - 4 అన్నా ఫైనల్ షార్ట్ కాపీ ఇది:

అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఉక్కుపాదం

సైబరాబాద్, సెప్టెంబర్ 17:

సైబరాబాద్ పరిధిలో అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు చర్యలు ముమ్మరం చేశాయి. బుధవారం మూడు జోన్ల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో 15 అనధికార నిర్మాణాలను గుర్తించి, 16 నిర్మాణాలను కూల్చివేశారు. మరో 3 నిర్మాణాలకు నోటీసులు జారీ చేశారు.

**జోన్ ల వారీగా కూల్చివేతలు:**

శేరిలింగంపల్లి - 5

కూకట్‌పల్లి - 4

కుత్బుల్లాపూర్ - 7

గుర్తించిన ప్రతి కేసును నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని, నిరంతరం క్షేత్రస్థాయిలో తనిఖీలు కొనసాగించాలని సీఎంసీ కమిషనర్ అధికారులను ఆదేశించారు.

# ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలి.



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) :** నిజాం నిరంకుశ పాలనను ఎదురించి రజాకార్ల అణచివేత,హింసను ఎదుర్కొని పోరాడి నిజాం పాలన నుండి విముక్తి పొంది స్వేచ్ఛ వాయువులు పీల్చడానికి ప్రాణ త్యాగం చేసిన మహనీయులందరిని అవమానించి నిజాం గొప్ప రాజ నీతిజ్ఞుడు, పరిపాలన దక్షుడు, అద్భుత పాలన అందించాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు యావత్ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశాయని ముఖ్యమంత్రి వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్, జిల్లా కోశాధికారి సుంకేటి దశరథ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్ చరిత్ర అంటే కేవలం నిజాం కట్టడాలు సంస్థల చరిత్ర మాత్రమే కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ ప్రాణ త్యాగం చేసిన రాంజీ గోండు,కొమరం భీం, స్వామి రామానంద తీర్థ, మఖ్దుం మొహియుద్దీన్, షోయబుల్లాఖాన్, వందేమాతరం రామచంద్రరావు, బండి యాదగిరి,చాకలి ఐలమ్మ, నారాయణరావు పవార్,కాళోజి నారాయణరావు, అనభేరి ప్రభాకర్ రావు, సుద్దాల హనుమంతు, బూరుగుల రామకృష్ణారావు,పి.వీ నరసింహారావు, పండిత్ నరేంద్ర ఆర్య లాంటి లెక్క లేనంత మంది నిస్వార్థ దేశభక్తులుగా మారి తెలంగాణ కోసం పోరాడి మాతృభూమి కోసం ప్రాణాలర్పిస్తే వారిని గుర్తించకుండా నిజాంను కీర్తించడం కేవలం ముస్లింల ఓటు బ్యాంకు కోసమేనని ఎంఐఎం నాయకులకు భయపడి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఓవైసీ బ్రదర్స్ కాళ్ల ముందు తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పాలన నుండి తెలంగాణకు విముక్తి లభించిందో అదే పాలనను అదే పాలకులను కీర్తించేలా చరిత్రను మెచ్చుకోవడం అలాంటి చరిత్ర రాయకూడదని ప్రతి తెలంగాణ పౌరునికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిజాం ప్రైవేట్ సైన్యం అయినా 1,50,000 మంది రజాకార్లు చేసిన అరాచకాలు పన్ను చెల్లించని వాళ్ల గోళ్లు పీకేయడం, ఇళ్లల్లో చొరబడి భర్తలను కట్టేసి భర్తల కళ్ళ ముందే భార్యలపై అత్యాచారం చేయడం, మహిళలను బరివాత బతుకమ్మ ఆడించడం, బాలింతల చనుబాలతో ఛాయ పెట్టియమని వేధించడం ఎదురు తిరిగిన వారిని హింసించి చంపడం భర్తల ఆచూకీ చెప్పకుంటే వారి పిల్లలను గాల్లోకి ఎగిరేసి గాల్లోనే కత్తితో పొడిచి చంపడం లాంటి నిజాలు తెలంగాణ ప్రజల ఆస్తిపాస్తులను అక్రమంగా దోచుకోవడం లాంటి సంఘటనలు ముఖ్యమంత్రికి నచ్చడం వల్లనే నిజాం పాలను కీర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు.

# ప్రజా సంక్షేమం, క్రీడలు, రైతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురువారం కడ్తాల్, ఆమనగల్, వెలిజాల ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. క్రీడలు, రైతుల సంక్షేమం, పార్టీ కార్యకలాపాలు, సామాజిక వర్గాల అభివృద్ధి, ప్రజా కార్యక్రమాలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొని పలువురిని ఉద్దేశించి మాట్లాడారు.

**క్రీడాకారులను ప్రోత్సహించిన ఎమ్మెల్యే.....**

కడ్తాల్ పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, క్రీడాకారులను ఉత్సాహపరిచారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని ఎమ్మెల్యే సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంచుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని పేర్కొన్నారు. క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

**25 మంది రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ....**

అనంతరం ఆమనగల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 25 మంది లబ్ధిదారులైన రైతులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. స్ప్రింక్లర్ల వినియోగంతో నీటి పొదుపుతో పాటు పంటలకు అవసరమైన నీటిని సమర్థవంతంగా అందించవచ్చని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవం....**

తదుపరి ఆమనగల్ పట్టణంలో ఆమనగల్ మండల కాంగ్రెస్ పార్టీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.

**విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.....**

అనంతరం ఆమనగల్ పట్టణంలోని సాయిబాబా ఆలయం సమీపంలో నిర్వహించిన విశ్వకర్మ/విశ్వబ్రాహ్మణ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సమాజ సభ్యులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. చేతివృత్తులు, వృత్తి నైపుణ్యాలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విశ్వకర్మ సమాజ అభివృద్ధికి, వారి వృత్తి నైపుణ్యాల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సంప్రదాయ వృత్తులను ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేసి ఉపాధి అవకాశాలను పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఒకే రోజు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొనడంతో ఆయా ప్రాంతాల్లో సందడి నెలకొంది. క్రీడాకారులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విశ్వకర్మ సమాజ సభ్యులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, విద్యార్థులు, క్రీడాకారులు, వివిధ



## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఖమ్మం స్టాంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) కార్యాలయంలో జాతీయ జెండాను సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ఎగురవేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ , మున్సిపల్ కమిషనర్ మరియు సుడా వైస్ చైర్మన్ అభిషేక్ అగస్త్య తో కలిసి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజా సంక్షేమం, పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడాకు సంబంధించిన అధికారులు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## గణపతి వద్ద మహా అన్నదాన కార్యక్రమం...




**క్రైమ్ మిర్రర్ మాదాపూర్ :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుట్టల బేగంపేటలోని (మోహన్ ) జై భవాని టిఫిన్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా నవరాత్రుల సందర్భంగా అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ టీ పి సీ సీ జనరల్ సెక్రెటరీ వి జగదీశ్వర్ గౌడ్ , వివేక్ గౌడ్, యూసుఫ్ గూడా నుంచి చిన్న శ్రీశైలం యాదవ్ , పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు...

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్ :** మాదాపూర్ డివిజన్ పరిదిలో లో నీ గుట్టల బేగంపేట్ లో నీ గల్లీ కా గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రనిధులు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్లీకా గణేష్ యూత్ అసోసియేషన్ ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గల్లి కా గణేష్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒరిగంటి రాజశేఖర్, శివ యాదవ్, రాస, అరుణ్, గణేష్,యశ్వంత్, కార్తీక్, దినేష్,తదితరులు పాల్గొన్నారు.

# రావిర్యాలలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు...!

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** చరిత్రను మలిచిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, స్వేచ్ఛా సమరయోధుల పోరాట స్ఫూర్తిని హృదయాల్లో నింపుకుంటూ సెప్టెంబర్ 17న. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం,రావిర్యాల గ్రామంలో సర్దార్ పటేల్ యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చూపిన ధైర్యం, దృఢ సంకల్పం, జాతీయ సమైక్యతా స్ఫూర్తి భారత చరిత్రలో చిరస్మరణీయం. ఆ మహనీయుని స్ఫూర్తితో దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని వక్తలు పేర్కొన్నారు.వీరుల త్యాగం వృథా కాదు -- వారి స్ఫూర్తి మనకు సదా మార్గదర్శకం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షులు



పులియోజు వెంకటాచారి, మాజీ కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్ ,బోద యాదగిరి రెడ్డి, రాగనమోని మహిందర్,బీజేపీ జిల్లా నాయకులు,తలారి శ్రీనివాస్,లింగం నరసింహ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే నిజమైన ప్రజాపాలన

**మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిశెల సంధ్యారాణి**

**రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్):** ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి పరిష్కరించడమే నిజమైన ప్రజాపాలన అని క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిశెల సంధ్యారాణి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 సెప్టెంబరు 17 తెలంగాణ చరిత్రలో సువర్ణాధ్యాయమని, నాటి యోధుల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. పురపాలక సంఘ పరిధిలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేసి



క్యాతనపల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.మురళీకృష్ణ, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాక ఆవిష్కరించిన సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో భాగంగా నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి గౌరవందనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు, గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ అభివృద్ధి అందరు సహకరించగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుషిపాక యాదయ్య, వార్డు సభ్యులు పొలగోని లక్ష్మమ్మ జంగయ్య,, గ్రామపంచాయతీ కార్యదర్శి డి.శివ అంగన్వాడి బోధకురాలు నల్లవెల్లి నవనీత, ఆశా కార్యకర్త గొల్ల బోయిన అండాలు, కొండపల్లి చిన్న దుర్గయ్య, వట్టి కోటి సత్తయ్య, ప్రశాంత్, బుషిపాక వనజ, వట్టి కోటి యాదమ్మ లింగమ్మ గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మిక సిబ్బంది ఈశ్వరమ్మ వెంకటమ్మ, మహేశ్ పాల్గొన్నారు.





## లోత్తునూరులో పోషకాహార వారోత్సవాలు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం లోత్తునూరు గ్రామంలో పోషకాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆకుకూరలు, కూరగాయలు, స్థానిక పండ్లతో శరీరానికి శక్తి అందుతుందని, ఆహారంలో చక్కెర వాడకం తగ్గిస్తే అనారోగ్యాలను దూరం పెట్టవచ్చని తల్లులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రం ఇచ్చే 'బాలామృతం'తో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, సర్పంచ్ ఆకుల సుమన్, ఉప సర్పంచ్ ఓరగంటి మల్లేష్, పంచాయతీ కార్యదర్శి మణికంఠ, ఏఎన్ఎం విజయ, అంగన్వాడీ టీచర్లు వసంత, స్వప్న, ఆశా కార్యకర్త పద్మతో పాటు తల్లులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రభుత్వం...

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కూసుమంచి క్యాంపు కార్యాలయంలో నివాస స్థలాల పట్టాలు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన మంత్రి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలంలో పేద ప్రజల సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు లబ్ధిదారులకు నివాస స్థలాల పట్టాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. 173 మంది లబ్ధిదారులకు రూ. 50.86 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మల్లెపల్లి గ్రామంలో 16 మంది లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లు, మునిగేపల్లి గ్రామంలో 12 మందికి ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ ని మంత్రి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదవాడి భద్రత, భరోసాయే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా ఇప్పటివరకు సుమారు రూ. 3,250 కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర వ్యాప్తంగా పేదల వైద్య సహాయం కోసం అందించామని మంత్రి అన్నారు. వైద్యాన్నే కాకుండా పేద పిల్లలకు ప్రైవేట్ రంగానికి దీటుగా ప్రభుత్వ రంగంలో మెరుగైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో మొదటి విడత కింద 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, పాలేరు నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో సగం నిర్మించి వదిలేసిన ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం రూ. 1,100 కోట్లు వెచ్చించిందని, ప్రజాధనం వృథా కాకుండా పేదలకు ఇళ్లను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ హయాంలో పేదల కోసం సేకరించి, ఆ తర్వాత ఆక్రమణలకు గురైన నివాస స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఆక్రమణల నుంచి విడిపించిన స్థలాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దక్కేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. పేద నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడంలో ఈ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు చేరేలా నిరంతరం శ్రమిస్తామని మంత్రి తెలిపారు. అంతకుముందు మంత్రి తిరుమలాయపాలెం మండలం మేడిదేపల్లి లో రూ. 220 లక్షల వ్యయంతో మెడిదేపల్లి ఆర్ అండ్ బి రోడ్ నుండి బీరోల్ ఆర్ అండ్ బి రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, కూసుమంచి మండల తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాలలో నేషనల్ న్యూట్రిషన్ మంత్ అవగాహన కార్యక్రమం..!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు పోషకాహారం, రక్తహీనత నివారణ, పర్సనల్ హైజీన్, బాల్య వివాహాలు, సెల్‌ఫోన్ వాడకం, మాదకద్రవ్యాల నియంత్రణ మరియు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. అలాగే చింతకుంటవాడ అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్వైజర్ ఆధ్వర్యంలో టీహెచ్ఆర్ వంటకాలపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి, రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, మిల్లెట్స్, పప్పు దినుసులు తీసుకోవాలని తల్లులకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు 3-6 సంవత్సరాల పిల్లలకు వేడి భోజనం, ఎగ్ కర్రీ, ఆకుకూర పప్పు, పాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరితో పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. పాల్గొన్న వారు సీడీపీఓ జయప్రద, ఏసీడీపీఓ



రాజశ్రీ, ఉపాధ్యాయులు, సూపర్వైజర్లు మమత, స్వరూప, పద్మావతి, రాధ, అంగన్‌వాడీ టీచర్ ఇంద్రజ, ఆయా తల్లులు మరియు పిల్లలు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం: సైబరాబాద్ సీపీ డా.ఎం.రమేష్....

**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ :** ప్రజల సంక్షేమం, భద్రత, అభివృద్ధే ప్రజాపాలనకు ప్రధాన లక్ష్యమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.ఎం. రమేష్ అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన సీపీ, ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించడమే ప్రజాపాలన ఉద్దేశమన్నారు. ప్రజల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు, బాలికలు, వృద్ధులు, వలస కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని, ప్రజలు-పోలీసుల మధ్య నమ్మకం, సహకారం బలోపేతం అయినప్పుడే




సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, ఎస్ బీ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అడిషనల్ డీసీపీ షమీర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడి కుమార్తెకు అరుదైన ఘనత.. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు



**ప్రతిభతో సత్తాచాటిన తెల్లబల్లి విద్యార్థిని నెమ్మాది సహస్ర.. ఇండియన్ వెటరన్ ఆర్గనైజర్ టీం ఘన సన్మానం**

**కోదాడ సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్):**

సూర్యాపేట జిల్లా తెల్లబల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు నెమ్మాది రామారావు (జుఇ-ూతీఎ) కుమార్తె నెమ్మాది సహస్ర ప్రతిష్టాత్మకమైన ఎంబీబీఎస్ సీటు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. చీజుణు ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి మంచి ర్యాంక్ సాధించిన సహస్రకు తెలంగాణలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చదివే అవకాశం లభించింది. తెల్లబల్లి గ్రామం నుంచి ఎంబీబీఎస్ సీటు సాధించిన తొలి విద్యార్థినిగా సహస్ర గుర్తింపు పొందడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకుని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేసిన సహస్రకు ఈ విజయం దక్కింది. ఈ సందర్భంగా సూర్యాపేట ఇండియన్ వెటరన్ ఆర్గనైజర్ టీం సభ్యులు నెమ్మాది సహస్రను ఘనంగా సన్మానించి అభినందించారు. ఆమె సాధించిన విజయాన్ని ప్రశంసిస్తూ, మాజీ సైనికుడి కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని వైద్య విద్యలో ప్రతిభ చాటడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సహస్రను సన్మానించిన వారిలో డా. గుండా మధుసూదన్ రావు, వెంకటేశ్వర్లు, సేకు రమేష్, పెనుగూరి కోటేశ్వరరావు, మరికంటి శేఖర్, మరికంటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. సహస్ర సాధించిన ఘనత పట్ల ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. మాజీ సైనికుడు నెమ్మాది రామారావు కుమార్తెగా సహస్ర వైద్య విద్యలో అడుగుపెట్టడం కుటుంబానికే కాకుండా తెల్లబల్లి గ్రామానికి కూడా గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి, పేదలు మరియు సామాన్య ప్రజలకు సేవ చేయాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. కష్టపడి చదివి, లక్ష్యంపై పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చనే దానికి సహస్ర విజయం చక్కటి ఉదాహరణ అని అభినందించారు. తెల్లబల్లి గ్రామానికి గర్వకారణంగా నిలిచిన నెమ్మాది సహస్రకు హృదయపూర్వక అభినందనలు, ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.

# వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి

**-- సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్**

**ప్రజా ఉద్యమాలే వారి త్యాగాలకు నిజమైన నివాళి**

**-- జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్**

**-- సీపీఐ(ఎం) ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ కమిటీల ఆధ్వర్యంలో వారోత్సవాల ముగింపు ర్యాలీ**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సీపీఐ(ఎం) ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, ఏదులాపురం మున్సిపాలిటీ కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డిల ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్డులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాటంలో అమరులైన వీరులకు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్ లు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం సాగించిన చారిత్రక పోరాటం ప్రజల హక్కుల కోసం సంఘటితంగా పోరాడే స్ఫూర్తిని అందించిందని నాయకులు పేర్కొన్నారు. 1946లో ప్రారంభమై 1951 వరకు కొనసాగిన ఈ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం వేలాది మంది రైతులు, కూలీలు, మహిళలు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పాల్గొన్నారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కేవలం గత చరిత్ర కాదని, ప్రజల హక్కుల కోసం ఐక్యంగా



పోరాడాలనే చైతన్యానికి అది ఒక చారిత్రక స్ఫూర్తి అని అన్నారు. నేటికీ రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోరాట వారోత్సవాల సందర్భంగా చరిత్రను భావితరాలకు తెలియజేయడంతో పాటు, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నందిగామ కృష్ణ, డేగల వెంకటేశ్వరరావు, కాల్వ కోటేశ్వరరావు, గుండమల్ల ఉపేందర్, కన్నెకంటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఉద్యోగ విప్లవానికి అడుగు!

**కోదాడ సెప్టెంబర్ 17 క్రైమ్ మిర్రర్ :** కోదాడనియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు అందించడమే లక్ష్యంగా కోదాడలో మెగా జాబ్‌మేళా నిర్వహణకు అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా మూడో వార్డు కౌన్సిలర్ వంగూరి గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళా ప్రచార రథాన్ని గురువారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపించడమే లక్ష్యంగా జాబ్‌మేళా నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఈ సందర్భంగా స్పష్టమవుతోంది. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి స్వయంగా ప్రచార రథాన్ని ప్రారంభించడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనపై తనకున్న ప్రత్యేక శ్రద్ధను చాటారు.విద్యార్హతలు ఉన్నప్పటికీ సరైన ఉద్యోగ అవకాశాలు లభించక ఇబ్బందులు పడుతున్న యువతకు మెగా జాబ్‌మేళా మంచి అవకాశంగా మారనుంది. వివిధ రంగాలకు చెందిన సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చి అర్హత కలిగిన అభ్యర్థులకు ఉపాధి కల్పించే దిశగా కార్యక్రమాన్ని చేపడుతున్నారు.ప్రచార రథం ద్వారా కోదాడ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత జాబ్‌మేళాకు హాజరయ్యేలా అవగాహన కల్పించనున్నారు. ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ప్రతి యువకుడికి ఈ సమాచారం చేరేలా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లనున్నారు.ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు యువత భవిష్యత్తుపై దృష్టి సారించడం ద్వారా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవ




చూపుతున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగ అవకాశాలను యువత ఇంటి ముంగిటకు తీసుకురావాలనే ప్రయత్నంలో భాగంగానే మెగా జాబ్‌మేళా ప్రచార రథం ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ కార్యక్రమం ద్వారా కోదాడ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని నిర్వాహకులు తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు తగిన ఉద్యోగాలను సాధించాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, టిపిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని, గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, ప్రజా పాలన దినోత్సవ ప్రాధాన్యతను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్.. పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు జిల్లా ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భద్రత, హక్కుల పరిరక్షణతో పాటు వారికి ప్రభుత్వ సేవలు సత్వరంగా అందేలా, పోలీస్ శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు, ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా విధులు నిర్వహించాలని తెలిపారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏఓ. శివ ప్రసాద్, డీఎస్పీ శివరాం రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్‌తో పాటు సీఐలు, ఎస్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సీపీఎం నేత తుమ్మల సురేష్ కాంగ్రెస్‌లో చేరిక

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో::** ఖమ్మం రూరల్ మండలం ఎం.వి.పాలెం గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి సురేష్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరి హరినాథ్ బాబు, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట వీరభద్రం, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, సర్పంచ్ పాపా నాయక్, ప్రతాపనేని రఘు, గుండు నాగేశ్వరరావు, బుర్ర రాజేష్, టీం పొంగులేటి పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్ ఆరెంపుల బద్రిసాయి తదితరులు పాల్గొన్నారు.

ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

# డంపింగ్ యార్డ్, స్మశాన వాటికలు, సీసీ రోడ్ల సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం

**త్వరగా స్థలాలు గుర్తించి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రణాళిక ప్రకారం మౌలిక



సదుపాయాలు సమకూరుస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో ఏదులాపురం మున్సిపాలిటీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకొని.. వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా డంపింగ్ యార్డ్, సీసీ రోడ్లు, స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి.. అర్హులైన నిరుపేదలకు ప్లాట్లు పంపిణీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జంక్షన్ల మధ్య ప్రధాన రోడ్ల విస్తరణ, జాతీయ రహదారి అనుసంధానంతో డబుల్ లైన్ రోడ్లను ఫోర్ లైన్లుగా మార్చాలన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు ఒకే చోట అందించేందుకు అత్యాధునిక సమన్వయ కార్యాలయ పురోగతిపై, నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ల పురోగతిపై చర్చించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ బాబు, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.